ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దినపత్రిక

| సంపటి : 3 | సంచిక :344 | హైదరాబాద్ | బుధవారం | అక్టోబర్ 7 2026 | పేజీలు : 4 వేల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

# పైసలిస్తేనే ఫైల్ కదులుతుంది లేకపోతే పక్కన పెట్టేస్తారు
# కుత్బుల్లాపూర్ సూరారం ఎక్స్ రోడ్డు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

**పైసలిస్తేనే ఫైలు కదులుతుందా..?మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ‘ముడుపుల ‘దందా ..!కుత్బుల్లాపూర్ సూరారం ఎక్స్ రోడ్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత కోసం ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ నుంచి ఫీజుల చెల్లింపుల వరకు డిజిటల్ విధానాన్ని తీసుకొచ్చింది. కానీ కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయంటూ క్రయవిక్రయదారులు ఆరోపిస్తున్నారు.పైసలు ఇస్తేనే ఫైల్ కదులుతుందా..?‘పైసలు ఇవ్వకపోతే పని జరగదు ఫైలు కదలదు’.. ‘రేటు చెల్లిస్తే ఫైలు పరుగులు పెడుతుంది’ అన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రతి డాక్యుమెంట్‌కు ఒక్కో రేటు అన్నట్టుగా వ్యవహారం సాగుతోందని పలువురు వాపోతున్నారు.**

### అక్కడ అంత డాక్యుమెంట్ రైటర్ల హవా ..?

(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ సూరారం ఎక్స్ రోడ్డు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగాసబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నేరుగా అధికారులను సంప్రదించి పని పూర్తి చేసుకోవడం కష్టంగా మారిందని కొందరు క్రయ విక్రయదారులు




ఆరోపిస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్ల ద్వారా వెళ్తేనే పనులు సులభంగా పూర్తవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి

### అసలు డాక్యుమెంట్ రైటర్ల పాత్ర ఎంత? వారి వెనుక ఎవరు ఉన్నారు?

అన్న ప్రశ్నలు ఇప్పుడు చర్చకు వస్తున్నాయి.‘పెన్సిల్ కోడ్’ లేకుంటే సంతకం పడదా ..?కొన్ని డాక్యుమెంట్లపై పెన్సిల్‌తో ప్రత్యేక గుర్తులు లేదా కోడ్‌లు నమోదు చేసిన తర్వాతే సంబంధిత



ప్రక్రియ ముందుకు సాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ కోడ్‌ల వ్యవహారం ఏమిటి? వాటిని ఎవరు నమోదు చేస్తున్నారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

### రేట్ నోటితో కాదు. క్యాలిక్యులేటర్ లో‘...?

లంచం మొత్తాన్ని నేరుగా చెప్పకుండా




క్యాలిక్యులేటర్‌లో అంకెలు టైప్ చేసి చూపిస్తున్నారనే ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే.. ప్రభుత్వ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలపై ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు.




### నాన్ లే-అవుట్ ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు ఎలా..?

కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతంలో నాన్ లే-అవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపైనా పలు విమర్శలు వినిపిస్తున్నాయి.నిబంధనలకు




అనుగుణంగా ఉన్నాయా?అనుమతులు, లే అవుట్ వివరాలు సక్రమంగా ఉన్నాయా? అన్న అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వ భూమికి...ప్రైవేట్ రిజిస్ట్రేషన్ లు ..?ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ల పైనా ఆరోపణలు రావడం మరింత సంచలనంగా మారింది. ఆ ప్రాంత పరిధిలో ప్రభుత్వ భూమికి సంబంధించిన ఓ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో భారీగా ముడుపులు చేతులు మారాయనే సమాచారం స్థానికంగా చర్చకు వచ్చింది.

### అసలు ఆ రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది?

భూమి స్వరూపం ఏమిటి? నిబంధనలు పాటించారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.భూముల ధరలు పెరిగిన కొద్దీ.. ‘రేట్లు’ పెరిగాయా..? భూముల విలువలు భారీగా పెరగడంతో రిజిస్ట్రేషన్ వ్యవహారాలు కీలకంగా మారాయి. చిన్న సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన డాక్యుమెంట్లను కూడా భారీ మొత్తాలు తీసుకుని క్లియర్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో డాక్యుమెంట్‌కు ఒక్కో రేటు.. రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు జరిగితే అంత వసూళ్లు అన్నట్టుగా వ్యవహారం సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ఆన్‌లైన్ ఉన్నా.. మధ్యవర్తుల ప్రమేయం ఎందుకు?

ప్రజలు నేరుగా కార్యాలయానికి వెళ్లి తమ పని తాము చేసుకునే పరిస్థితి ఎందుకు కనిపించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ విధానం ఉద్దేశం పారదర్శకత అయితే.. క్షేత్రస్థాయిలో వస్తున్న ఈ ఆరోపణలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

## ఉన్నతాధికారులు ‘నిఘా’ పెట్టాలి!

కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పై వస్తున్న వరుస ఆరోపణల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.డాక్యుమెంట్ల పరిశీలన.. రిజిస్ట్రేషన్ ప్రక్రియ.. డాక్యుమెంట్ రైటర్ల పాత్ర.. అనుమానాస్పద రిజిస్ట్రేషన్లు.. ప్రభుత్వ భూముల వ్యవహారాలు.. అన్నింటిపైనా సమగ్ర విచారణ చేపడితే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ విజిలెన్స్ అధికారులు సోదాలు చేసిన తీరుమారని ప్రభుత్వం అధికారులు వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దినపత్రిక

| సంపటి : 3 | సంచిక :344 | హైదరాబాద్ | బుధవారం | అక్టోబర్ 7 2026 | పేజీలు : 4 వేల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

## తెల్ల బంగారంగా నిలిచిన పత్తి పంట



● రైతు ఆర్థిక వ్యవస్థకు కీలక ఆధారం

● వస్త్ర రంగ అభివృద్ధికి పునాది

● మారుతున్న కాలంలో సవాళ్లు అవకాశాలు

అక్టోబర్ 6 (మనప్రజాప్రతినిధి): ప్రతి సంవత్సరం అక్టోబర్ 7న ప్రపంచ పత్తి దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ప్రపంచ వ్యవసాయ రంగంలోనే కాకుండా వస్త్ర పరిశ్రమ, ఉపాధి కల్పన, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పత్తి పంట పోషిస్తున్న పాత్రను గుర్తు చేసేందుకు ఈ దినాన్ని జరుపుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు పత్తి సాగుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పత్తి నుంచి తయారయ్యే నూలు, వస్త్రాలు మానవ జీవితంలో విడదీయరాని భాగంగా మారాయి. రైతు పొలంలో ప్రారంభమయ్యే ఈ పంట ప్రయాణం అంతిమంగా ప్రపంచ మార్కెట్ల వరకు విస్తరించడం పత్తి ప్రత్యేకతను తెలియజేస్తోంది. భారతదేశంలో పత్తిని చాలాకాలంగా "తెల్ల బంగారం"గా పిలుస్తున్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో లక్షలాది మంది రైతులు పత్తి సాగు చేస్తున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ వంటి రాష్ట్రాలు పత్తి ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణలో పత్తి ప్రధాన వాణిజ్య పంటగా గుర్తింపు పొందింది. రైతుల ఆదాయంలో ఈ పంటకు కీలక స్థానం ఉంది. అనుకూల వాతావరణ పరిస్థితులు, సరైన సాగు పద్ధతులు ఉంటే పత్తి రైతులకు మంచి ఆదాయాన్ని అందించే పంటగా నిలుస్తోంది.పత్తి పంట వ్యవసాయ రంగానికే పరిమితం కాకుండా అనేక పరిశ్రమలకు జీవనాధారంగా నిలుస్తోంది. పత్తి నుంచి నూలు తయారీ, వస్త్ర ఉత్పత్తి, దుస్తుల పరిశ్రమ, ఎగుమతుల రంగం వరకు అనేక రంగాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి. పత్తి ఆధారిత పరిశ్రమల్లో లక్షలాది మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న తరహా పరిశ్రమల నుంచి పెద్ద ఎత్తున 2

## క్రిషాంక్ అరెస్ట్‌పై కేటీఆర్ ఆగ్రహం




● కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

● ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ఆరోపణ

● రాహుల్ గాంధీకి బహిరంగ సవాల్

హైదరాబాద్, అక్టోబర్ 6 (మనప్రజాప్రతినిధి): బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్ అరెస్ట్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. సామాజిక మాధ్యమ వేదికగా చేసిన వ్యాఖ్యల్లో రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎనుముల కుటుంబానికి సంబంధించిన అవినీతి అంశాలను ఆధారాలతో ప్రశ్నించినందుకే మన్నె క్రిషాంక్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేయడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. విభిన్న అభిప్రాయాలను వ్యక్తం చేసే వారిని అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానంగా మారిందని విమర్శించారు.దేశానికి ప్రధానమంత్రి కావాలని ఆశిస్తున్న రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన సమయంలో నిరంకుశ ధోరణిని ప్రోత్సహిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఢిల్లీలో రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతూనే తెలంగాణలో మాత్రం భిన్నమైన పరిస్థితులు 2

## ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి చేస్తాం మంత్రి

❐ 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు

❐ పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు

❐ నిర్మాణాలు వేగంగా పూర్తి చేస్తే ప్రత్యేక ప్రోత్సాహకాలు

❐ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 6 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో పేదలకు గౌరవప్రదమైన గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్‌ను ఏడాదిలోపే పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలు అందజేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో తొలి విడతగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్‌కు సహచర మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, లబ్ధిదారులతో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల గృహ కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రయోగాత్మకంగా చేపడుతున్న లక్ష ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో ఇందిరమ్మ టవర్స్ కీలక ఘట్టమని మంత్రి పేర్కొన్నారు. నిర్మాణాలు నాణ్యతతో పాటు వేగంగా పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. కాంట్రాక్టర్లకు ఏడాది గడువు నిర్దేశించిన 2

## విద్యుత్ అవసరాలకు ప్రత్యామ్నాయ వనరులే ఆధారం

○ పులిచింతల జలవిద్యుత్ కేంద్రంలో భట్టి విక్రమార్క సమీక్ష

○ వర్షాభావ పరిస్థితులపై అధికారులతో చర్చ

○ నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపు


2

## దసరా, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లపై సమీక్ష

❐ ప్రజల భద్రతకు తొలి ప్రాధాన్యం

❐ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

❐ అధికారులకు మాజీ మంత్రి కొండా సురేఖ సూచనలు


2

## భీమేశ్వర స్వామిని దర్శించిన కవిత

- వేములవాడలో ప్రత్యేక పూజలు
- సంప్రదాయబద్ధంగా స్వాగతం
- వేద ఆశీర్వచనం అందజేసిన పండితులు



వేములవాడ, అక్టోబర్ 6 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు వేద పండితులు, ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం కవితకు పూర్ణకుంభ స్వాగతం అందించిన అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమేశ్వర స్వామిని దర్శించుకుని రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేసినట్లు సమాచారం.ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనం అందించారు. స్వామివారి మహిమ, ఆలయ విశిష్టతను వివరిస్తూ ఆమెకు ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.

# తెల్ల బంగారంగా నిలిచిన పత్తి పంట


మొదటి పేజీ తరువాయి

నడిచే వస్త్ర కర్మాగారాల వరకు పత్తి కీలక ముడిసరుకుగా ఉపయోగపడుతోంది. అందువల్ల పత్తి ఉత్పత్తి పెరగడం దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు చేస్తుంది. ప్రపంచ మార్కెట్లో భారత పత్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది. దేశంలో ఉత్పత్తి అయ్యే పత్తి నాణ్యత అనేక దేశాలకు ఎగుమతులు జరిగేలా చేస్తోంది. విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదించడంలో కూడా పత్తి, వస్త్ర రంగం ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ పెరుగుతున్న నేపథ్యంలో నాణ్యమైన పత్తి ఉత్పత్తిపై దృష్టి పెట్టడం అవసరమైంది. ఆధునిక సాంకేతికత, మెరుగైన విత్తనాలు, శాస్త్రీయ సాగు పద్ధతులు రైతులకు మరింత లాభదాయకంగా మారే అవకాశాలను కల్పిస్తున్నాయి. అయితే పత్తి సాగు అనేక సవాళ్లను కూడా ఎదుర్కొంటోంది. వాతావరణ మార్పులు, అనిశ్చిత వర్షపాతం, పురుగుల బెడద, సాగు వ్యయాల పెరుగుదల రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మార్కెట్ ధరల్లో హెచ్చుతగ్గులు కూడా రైతుల ఆదాయంపై ప్రభావం చూపుతున్నాయి. పంట పెట్టుబడులు పెరుగుతున్నప్పటికీ అనుకున్న స్థాయిలో ధరలు లభించకపోతే రైతులు నష్టాలను చవిచూడాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో రైతులకు సమయానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక సలహాలు అందించడం అత్యంత అవసరం. పత్తి సాగులో నీటి వినియోగం కూడా ఒక ముఖ్యమైన అంశంగా మారింది. భూగర్భ జలాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో నీటి పొదుపు పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. బిందు సేద్యం, ఆధునిక సాగు విధానాలు, నేల ఆరోగ్య పరిరక్షణ చర్యలు పత్తి దిగుబడులను మెరుగుపరచడంలో సహాయపడుతున్నాయి. పర్యావరణానికి అనుకూలమైన సాగు పద్ధతులను రైతులు అనుసరించేలా ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉంది.సేంద్రీయ పత్తి సాగుపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోంది. రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సహజ పద్ధతుల్లో సాగు చేసిన పత్తికి అంతర్జాతీయ మార్కెట్లలో మంచి డిమాండ్ ఉంది. పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు అధిక ఆదాయం వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో సేంద్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించడం అవసరమైంది. వినియోగదారులు కూడా ప్రకృతి హిత ఉత్పత్తుల వైపు మొగ్గు చూపడం ఈ రంగానికి కొత్త అవకాశాలను తీసుకొస్తోంది. పత్తి ఆధారిత వస్త్ర పరిశ్రమ దేశ పారిశ్రామిక అభివృద్ధిలో కీలక స్థానం కలిగి ఉంది. నూలు పరిశ్రమలు, దుస్తుల తయారీ కేంద్రాలు, ఎగుమతి సంస్థలు లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నాయి. మహిళల ఉపాధిలో కూడా ఈ రంగం ముఖ్య పాత్ర పోషిస్తోంది. పత్తి ఉత్పత్తి నుంచి తుది వస్త్రం తయారీ వరకు జరిగే ప్రక్రియలో అనేక వర్గాల ప్రజలు భాగస్వాములు అవుతున్నారు. దీంతో పత్తి వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగ అభివృద్ధికి కూడా బలమైన పునాది అవుతోంది.పత్తి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పలు చర్యలు చేపడుతున్నాయి. కనీస మద్దతు ధరలు, పంట బీమా పథకాలు, సాగు సలహాలు, మార్కెటింగ్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. అయితే ఈ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలైతే రైతులకు పెద్దఎత్తున ప్రయోజనం చేకూరుతుంది. రైతు నుంచి వినియోగదారుడి వరకు లాభదాయకమైన వ్యవస్థ ఏర్పడేందుకు విధానపరమైన మార్పులు కూడా అవసరమవుతున్నాయి. ప్రపంచ పత్తి దినోత్సవం రైతుల కృషిని, పత్తి పంట ప్రాధాన్యాన్ని, వస్త్ర పరిశ్రమకు అది అందిస్తున్న బలాన్ని గుర్తు చేసే సందర్భంగా నిలుస్తోంది. పొలం నుంచి ప్రపంచ మార్కెట్ వరకు సాగిన పత్తి ప్రయాణం కోట్లాది మంది జీవితాలతో ముడిపడి ఉంది. రైతుల సంక్షేమం, నాణ్యమైన ఉత్పత్తి, స్థిరమైన మార్కెట్ వ్యవస్థ, పర్యావరణహిత సాగు పద్ధతులు కలిసి ముందుకు సాగినప్పుడే పత్తి రంగం మరింత బలోపేతం అవుతుంది. తెల్ల బంగారంగా పేరుగాంచిన ఈ పంట భవిష్యత్ తరాలకు కూడా అభివృద్ధి, ఉపాధి, ఆర్థిక ప్రగతికి మార్గదర్శకంగా నిలవాలని ఆశిద్దాం.

# విద్యుత్ అవసరాలకు ప్రత్యామ్నాయ వనరులే ఆధారం


మొదటి పేజీ తరువాయి

పులిచింతల, అక్టోబర్ 6 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో పులిచింతల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందర్శించి విద్యుత్ ఉత్పత్తి, సరఫరా పరిస్థితులపై ఉన్నతాధికారులతో విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, జలవనరుల శాఖ ఇంజినీర్లు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత విద్యుత్ అవసరాలు, ఉత్పత్తి సామర్థ్యం, భవిష్యత్తు కార్యాచరణ, వర్షాభావ పరిస్థితుల ప్రభావం వంటి అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రజలకు సేవలు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుందని తెలిపారు. ప్రస్తుతం రోజువారీ విద్యుత్ డిమాండ్ దాదాపు 20 వేల మెగావాట్లకు చేరినప్పటికీ ప్రభుత్వం సమర్థవంతమైన ప్రణాళికతో ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా కొనసాగిస్తోందని పేర్కొన్నారు. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక, వాణిజ్య రంగాల అవసరాలను సమన్వయం చేస్తూ నిరంతర విద్యుత్ అందించడం జరుగుతోందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సంస్థలు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది రాష్ట్రంలో వర్షపాతం ఆశించిన స్థాయిలో నమోదు కాలేదని భట్టి విక్రమార్క తెలిపారు. దీనివల్ల జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గి జలవిద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం పడిందన్నారు. ముఖ్యంగా జలవిద్యుత్ కేంద్రాల నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్ పరిమాణం తగ్గినప్పటికీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఉష్ణ విద్యుత్ కేంద్రాలు, ఇతర విద్యుత్ ఉత్పత్తి వనరులను పూర్తిస్థాయిలో వినియోగించి రాష్ట్ర అవసరాలను తీర్చడం జరుగుతోందని వివరించారు.పులిచింతల విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి పరిస్థితులు, యంత్రాల పనితీరు, నీటి లభ్యత, విద్యుత్ పంపిణీ విధానాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. భవిష్యత్తులో డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన ఇంధన నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నిరంతర విద్యుత్ అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.తాగునీటి అవసరాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ ఉత్పత్తి, సాగునీరు, తాగునీటి అవసరాల మధ్య సమతుల్యత పాటిస్తూ నీటి నిర్వహణ చేపడుతున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరూ నీటి వనరులను పొదుపుగా వినియోగించి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు.ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా, తాగునీటి అందుబాటు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ రంగం కీలకమని పేర్కొంటూ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ విద్యుత్ సరఫరా, నీటి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని భట్టి విక్రమార్క వెల్లడించారు.

# దసరా, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లపై సమీక్ష


మొదటి పేజీ తరువాయి

వరంగల్, అక్టోబర్ 6 (మనప్రజాప్రతినిధి): వరంగల్ నగరంలోని రంగలీల మైదానం, ఉర్సు గుట్ట, కరీమాబాద్, ఉర్సు ప్రాంతాల్లో నిర్వహించనున్న దసరా ఉత్సవాలు, రావణ వధ, సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై మాజీ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు భారీ సంఖ్యలో ప్రజలు, మహిళలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ దసరా, బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం వేలాది మంది ప్రజలు ఈ వేడుకల్లో పాల్గొంటారని, అందువల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.వేడుకల నిర్వహణలో భద్రతా ఏర్పాట్లతో పాటు బారికేడింగ్, తాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని పోలీసు అధికారులను కోరారు. ఉత్సవ ప్రాంగణాల వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కొండా సురేఖ సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించాలని చెప్పారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, మున్సిపల్ కమిషనర్ టి. వెంకన్న, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. దసరా, సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.

# క్రిషాంక్ అరెస్ట్‌పై కేటీఆర్ ఆగ్రహం


మొదటి పేజీ తరువాయి

నెలకొన్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార దుర్వినియోగం జరుగుతోందని, ప్రతిపక్ష నాయకులను వేధించడం సాధారణంగా మారిందని అన్నారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను ఇతర పార్టీల్లోకి ఆహ్వానించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తోందని ఆరోపించారు.రాహుల్ గాంధీ తరచూ ఎన్నికల వ్యవస్థ, ఓటర్ల హక్కుల గురించి మాట్లాడుతున్నప్పటికీ తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఆధారాలతో ప్రశ్నించిన వారిపై చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలను ఎదుర్కోలేక అరెస్టుల మార్గాన్ని ఎంచుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష గొంతుకలను అణచివేసే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. మన్నె క్రిషాంక్ అరెస్ట్ అంశంపై పార్టీ న్యాయపరంగా, రాజకీయపరంగా పోరాడుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను గౌరవించి రాజకీయ కక్షసాధింపు చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# భీమేశ్వర స్వామిని దర్శించిన కవిత


మొదటి పేజీ తరువాయి

ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను కవితకు అందజేశారు. ఆలయ మర్యాదల ప్రకారం శేషవస్త్రాలు సమర్పించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దేవస్థానం నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల వివరాలను ఆమెకు తెలియజేశారు. వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం దేశవ్యాప్తంగా భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిందని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. ప్రతిరోజూ వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కవిత ఆలయ దర్శనం ప్రశాంతంగా ముగియగా, పలువురు భక్తులు ఆమెతో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందారు.

# ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి చేస్తాం మంత్రి


మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం పనులను నిర్ణీత సమయానికి ముందుగానే పూర్తి చేసే వారికి భారీ ప్రోత్సాహకాలను ప్రకటించిందన్నారు. ఒక నెల ముందుగా పనులు పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ.90 లక్షల వరకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. దీంతో నిర్మాణాల్లో జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 7 వేలకుపైగా దరఖాస్తులు అందాయని, క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం 5,218 మంది అర్హులుగా గుర్తించినట్లు మంత్రి వివరించారు. అర్హులైన వారిలో పూర్తి పారదర్శకతతో లక్కీ డ్రా నిర్వహించి తొలి విడతలో 480 కుటుంబాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపిక ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించామని, ప్రతి లబ్ధిదారుడికి సంబంధిత ధ్రువపత్రాలు అందజేస్తామని చెప్పారు. ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ, వ్యక్తిగత జోక్యాలకు తావు లేకుండా వ్యవస్థను రూపొందించినట్లు స్పష్టం చేశారు.ప్రస్తుతం కేటాయించిన 480 ఇళ్లతో కార్యక్రమం ముగిసిపోదని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని మంత్రి పేర్కొన్నారు. మరో మూడు విడతల్లో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల భూమి అందుబాటులో ఉండగా, నియోజకవర్గంలో ఉన్న ఇతర ప్రభుత్వ, గృహనిర్మాణ శాఖ భూములను కూడా గుర్తించి పేదలకు మరిన్ని ఇళ్లు నిర్మించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇప్పటికే హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.ఇందిరమ్మ టవర్స్ కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదని, పేదల జీవన ప్రమాణాలను పెంచే సామాజిక మార్పు కార్యక్రమమని మంత్రి పేర్కొన్నారు. సొంత ఇంటి కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వేలాది కుటుంబాలకు ఇది భరోసా కల్పిస్తుందని అన్నారు. లబ్ధిదారులు కూడా తమ ఇళ్ల నిర్మాణాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడబోమని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తాము సొంతంగా నిర్మించుకున్న ఇంటిలా భావించేలా అత్యుత్తమ ప్రమాణాలతో ఇళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు.పేదవాడి సొంతింటి కలను హామీలకే పరిమితం చేయకుండా కార్యరూపంలోకి తీసుకువస్తున్న ప్రభుత్వం ఇదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రజల చిన్న చిన్న ఆశయాలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించే వరకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ మను చౌదరి, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ తనయుడు మల్లేపల్లిలో



దోమ, ప్రజా ప్రతినిధి, (అక్టోబర్ 6):దోమ మండల పరిధిలోని గంజిపల్లి గ్రామంలో నేడు పరిగి ఎమ్మెల్యే తనయుడు, టిపిసిసి మెంబర్ డాక్టర్ టి. రితిక్ రెడ్డి పర్యటించనున్నారని దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంత్ కుమార్ ఒక ప్రకటనలో అన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు మన ప్రియతమ నాయకులు, పరిగి శాసనసభ్యులు, డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తనయుడు, టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి. రితిక్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని దోమ మండల పరిధిలోని గంజిపల్లి గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,గ్రామ అధ్యక్షులు, బూత్ ఏజెంట్లు,ఎన్రోలర్లు,సోషల్ మీడియా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాంత్ కుమార్ అన్నారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి




మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ డిమాండ్ చేశారు.మంగళవారం చేర్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ శ్రీవాస్య సందీప్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత రాజ్యాంగం ప్రసాదించిన స్వతంత్ర ఎన్నికల వ్యవస్థను కాపాడాల్సిన సీఈసీ కేంద్ర బిజెపి ప్రభుత్వానికి కీలుబొమ్మగా పనిచేస్తూ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఇటీవల జరిగిన ఎన్నికలలో ఓటర్ల జాబితాలో అక్రమాలు,ప్రతిపక్ష పార్టీల ఫిర్యాదులపై స్పందించకపోవడం,అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడంపై ప్రజల్లో ఎన్నికల సంఘంపై విశ్వాసం సన్నగిల్లుతోందని ఆయన అన్నారు. దేశంలో ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో నాయకుల లక్షలాది ఓట్లను తొలగించిందని పండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం 2002 సంవత్సరం ప్రమాణికం నిబంధన పెట్టి ఓటర్లను అనేక ఇబ్బందుల పాలు చేశారని అన్నారు.రాజ్యాంగబద్ధ సంస్థ అధిపతిగా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యతను విస్మరించిన జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే తొలగించాలని,లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య,కుడిక్యాల బాల్ మోహన్,నంగి కనకయ్య,పొన్నబోయిన మమత,గూడెపు సుదర్శన్,మనెపల్లి కిష్టయ్య,నంగి సత్తయ్య,గోమారపు నర్సయ్య,సిద్దిరాం భద్రయ్య,బండారి శ్రీనివాస్,చరణ్,రాజు, మల్లేశం,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# కౌసల్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లా



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. జనగామ పట్టణ కేంద్రానికి చెందిన భోగ కైలాసం,భాస్కర్ల తల్లి కౌసల్య,అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,మంగళవారం అక్కడికి చేరుకొని కౌసల్య,మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం వారి మృతురాలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే,పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# నిధుల ఆరోపణలను నిరూపిస్తే దేనికైనా సిద్ధం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని,ఒక రూపాయి దుర్వినియోగం జరిగినట్టు నిరూపిస్తే ఆకునూరు శివాలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్ననని,బీఆర్ఎస్ నాయకులు సిద్ధంగా ఉన్నారా అని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి సవాల్ విసిరారు.సోమవారం గ్రామ పంచాయతీలో జరిగిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలను గ్రామపంచాయతీ పాలకవర్గం,కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము రవి మాట్లాడుతూ.. తాను సర్పంచ్ గా కాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ అభివృద్ధి కోసం నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి సహకారంతో సుమారు యాభై లక్షల నిధులు తీసుకొచ్చి సిసి రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు.సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామ అభివృద్ధిలో భాగంగా ఎంజీఎన్ఆర్ఇజిఎస్ కింద ఐదు మహిళా సంఘాల భవనాలు, సిసి రోడ్ల ముప్పై లక్షల వ్యయంతో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టామని,అంగడి బజారు చుట్టుపక్కల మట్టి పోసి మరమ్మతులు చేశామని,గ్రామంలో ప్రధాన చౌరస్తాల్లో సుందరీకరణ,ఎస్సీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా నూతన పైపులైనులు వేసి పబ్లిక్ నల్లాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గత బిఆర్ఎస్ సర్పంచ్, ఉప సర్పంచ్ చేసిన పెండింగ్ బిల్లులు తొమ్మిది లక్షల యాభై వేలు,చెల్లించడం జరిగిందని,మన ఊరు మనబడి నిధుల కింద గత వార్డు సభ్యులు చేసిన పెండింగ్ బిల్లులు మూడు లక్షల ఇరవై ఐదు వేలు ఇచ్చినట్లు తెలిపారు.గ్రామ వీధిలైట్లు కొనుగోలు చేసి వాటియొక్క కరెంటు పెండింగ్ బిల్లులు ఎనమిది లక్షలు చెల్లించినట్లు తెలిపారు.మిషన్ భగీరథ గేట్ వాల్స్, సిసి నిర్మాణంతో ర్యాంపులు నిర్మాణం చేపట్టామని,ప్రభుత్వ పాఠశాలల సుందరీకరణ,పాడైన మోటర్లు,స్టాటర్లు కొనుగోలు చేసి బిగించామని అన్నారు.గత పది సంవత్సరాలుగా మరుగున పడ్డ బైపాస్ రోడ్డుకు ఇరువైపులా చెట్లను తొలగించి మరమ్మతులు చేయడం జరిగిందని, సుమారు మూడు లక్షల వ్యయంతో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళిత బంధు,బీసీ బందుల పేరుతో ప్రజల నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేశారని,సీసీ కెమెరాలు పెట్టి భూ కబ్జాలు చేసిన చరిత్ర హీనులు మీరని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమ పార్టీ నాయకులకే సంక్షేమ పథకాలు ఇచ్చారని నేడు మా ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత కులమత వర్గ బేధాలు లేకుండా పార్టీలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు ఇస్తున్నామని అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి నిధులు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్న మాపై తప్పుడు ఆరోపణలు చేస్తే గ్రామ ప్రజల చేత తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు ఆధారాలు తీసుకొని గ్రామపంచాయతీ వద్దకు వచ్చి బహిరంగంగా నిరూపించాలని సవాల్ విసిరారు.లేనియెడల ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తాటికొండ వేణుగోపాల్,కాశెగుడిసెల మాజీ సర్పంచ్ షేక్ ఫకీర్,మండల ప్రధాన కార్యదర్శి కోయినేని నర్సయ్య,చిగుళ్ల బాలరాజు,పాల సాయిలు,అజ్జులు,గ్రామపంచాయతీ పాలకవర్గం,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బత్తుల కనకయ్యకు వంగ రాజేశ్వర్ రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సాయం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక అక్టోబర్ 6 చిన్నకోడూరు: సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు బత్తుల కనకయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం గట్లమల్యాల గ్రామ నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి కనకయ్య కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయాన్ని పంపించారు.అదేవిధంగా మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్ రెడ్డి కూడా తన సొంతంగా రూ.5,000 ఆర్థిక సాయం అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో తమకు ఆర్థికంగా అండగా నిలిచిన వంగ రాజేశ్వర్ రెడ్డి , ప్రకాష్ రెడ్డి గారికి బత్తుల కనకయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గట్లమల్యాల మాజీ సర్పంచ్ తిప్పని రమేష్ , మాజీ ఎంపీటీసీ ఓజల్ , సంతోష్ నగర్ సర్పంచ్ సరోజినీ నాయక్ రంగు వెంకన్న, మంతూరి మల్లేశం, దండ్ల మల్లేశం, అమరేందర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం .కొమురవెల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు బూర్గుజు స్వరూప,మరియు దుల్మిట మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు కోడం యాదగిరి,అధ్యక్షతన త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం మరియు ఈనెల ఏడవ తేదీన జనగామ జిల్లా కేంద్రంలో జరగబోయే సేవా జ్యోతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు మరియు ఎమ్మెల్సీ పట్టభద్రుల జనగామ నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ బూరుగు సురేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. జనగామ పట్టణ కేంద్రంలోని నెహ్రూ పార్క్ ఆవరణలోని శ్రీ విల్లాస్ కాలనీలో నిర్వహించనున్న దుర్గాదేవి ఆగమనం కార్యక్రమానికి సోమవారం రాత్రి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై య్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా,మాట్లాడుతూ..దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యతకు దోహదపడతాయని ఎమ్మెల్యే పల్లా, పేర్కొన్నారు. దుర్గాదేవి ఆగమనం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ విల్లాస్ కాలనీ వాసులను అభినందించారు.



# చేర్యాల పట్టణంలోని మూడో వార్డులో పర్యటించిన కమిషనర్




మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.చేర్యాల మున్సిపాలిటీ కొత్తగా నియమితులైన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అభిలాష్,మంగళవారం రోజున చేర్యాల మున్సిపల్ మూడవ వార్డు లో వార్డు కౌన్సిలర్ కొమ్ము రాజేశ్వరి నర్సింగరావు,తో వార్డులోని నీటి ట్యాంకులను మరియు వార్డులోని డ్రైనేజీలను వారు వార్డులో పర్యటిస్తూ స్థితిగతులను తెలుసుకున్నారు.రాబోయే రోజుల్లో వార్డులోని పలు సమస్యలను కమిషనర్ తో కలిసి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు,తెలియజేశారు.

# ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం.ఓటు హక్కు,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపడుతున్న “సేవ్ డెమోక్రసీ” కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్,మాట్లాడుతూ,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.సర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే పరిస్థితి ఏర్పడకూడదని,ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఒక్క అర్హుడైన ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియా కూటమి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమిస్తోందని,ఓటర్ల జాబితాలో పారదర్శకత,ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడటం కోసం ప్రజల తరఫున ప్రశ్నిస్తోందని మహాదేవుని శ్రీనివాస్ గారు తెలిపారు.ఓటు మన హక్కు. ఓటు మన భవిష్యత్తు..అర్హులైన ప్రతి పౌరుడి ఓటును కాపాడుకోవడం మనందరి బాధ్యత” అని ఆయన అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి పౌరుడు పరిశీలించుకోవాలని ఆయన సూచించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి,జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,వామ పక్ష పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,మహిళా నాయకులు,యువజన నాయకులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 15 ఏళ్ల నిరీక్షణకు తెర ఇందిరమ్మ ఇంటి ఒరిజినల్ పట్టా అందజేత

## మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ అక్టోబర్6:మిర్యాలగూడ 6వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన పులిపలుపుల నాగలక్ష్మి శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి 2008లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ ఒరిజినల్ పట్టా అందక ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు మాజీ ఎమ్మెల్యే గౌరవ నల్లమోతు భాస్కర్ రావు సహకారంతో 6వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య రాంబాబు ప్రత్యేక చొరవతో అధికారులతో సమన్వయం చేసి పట్టా మంజూరయ్యేలా కృషి చేశారు ఎట్టకేలకు ఈ రోజు రెడ్డి కాలనీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తిప్పన విజయసింహా రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారురాలుకు ఒరిజినల్ పట్టా అందజేశారు సమస్య పరిష్కారం కావడంతో లబ్ధిదారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు మిర్యాలగూడ బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి ఇలియాస్ ఖాన్ కౌన్సిలర్ గంగుల బిక్షం యాదవ్ నాయకులు మన్నెం శ్రీనివాస రెడ్డి పందిరి వేణు పులిపలుపుల శ్రీనివాస్ గౌడ్ షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నాం

# చేర్యాల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. భారతీయ జనతా పార్టీ చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్,ఆధ్వర్యంలో మంగళవారం రోజున చేర్యాల మండల కేంద్రంలోనీ స్థానిక వాసవి గార్డెన్లో ఖమ్మం,నల్గొండ,వరంగల్,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడమైనది.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు,మాట్లాడుతూ రాబోయే వరంగల్,ఖమ్మం, నల్గొండ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడానికి ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరడమైనది.అదేవిధంగా సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగాప్రధానమంత్రి నరేంద్ర మోదీ,ఇరవై ఐదు సంవత్సరాల ప్రజాసేవఅంకితభావం మరియు దేశ సేవ,వికసిత్ భారత్ సంకల్పం సందర్భంగా.. సేవా జ్యోతి యాత్ర,వికసిత భారత్ సంకల్ప సభ,అక్టోబర్ ఏడవ తేదీన ఉదయంసేవా జ్యోతి యాత్ర-వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించడం జరుగుతుంది.బూతు స్థాయి నుండి మండల,జిల్లా,రాష్ట్ర నాయకులు మరియు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ నర్ర మహేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు గురజకుంట సర్పంచ్,జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె సత్య వర్ధన్,బిజెపి సీనియర్ నాయకులు ముష్మీర్, నరసింహులు గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు,సీనియర్ నాయకులు కొట్టే చంద్రమౌళి,రవీందర్ రెడ్డి,చల్ల బాల్ రెడ్డి,గోపాల్ రెడ్డి,కూరపాటి నరసింహులు,గుంటి రాములు,మారబోయిన మహేష్,ఆవుచర్ల రవి,గట్టోజు వేణు,పండుగ రాజు,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ ఈఈ కేతావత్ నాగేశ్వర్ రావు మృతికి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ సంతాపం





మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ అక్టోబర్ 6:దామరచర్ల మండలం కేతావత్ తండాకు చెందిన ఇరిగేషన్ శాఖ ఈఈ కేతావత్ నాగేశ్వర్ రావు స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాడె మోసి తమ గౌరవాన్ని చాటుకున్నారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొని కేతావత్ నాగేశ్వర్ రావు మృతికి సంతాపం తెలిపారు

# ముదిరాజులను BC`A లో చేర్చాలని నర్సాపూర్ లో గర్జించిన ముదిరాజులు




నర్సాపూర్ మన ప్రజాప్రతినిధి ముకుంద్ అక్టోబర్ 6:నర్సాపూర్ :నర్సాపూర్ లో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు మన్నే దిగంబర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చొప్పరి శంకర్ మాట్లాడుతూ – రాష్ట్రంలో ముదిరాజులు అత్యధిక జనాభా కలిగిన కులమని, అయినా రాజకీయంగా, విద్యా, ఉద్యోగ రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ముదిరాజ్ బిడ్డలు ఓటును అమ్ముకోకండి నమ్ముకోండి అని పిలుపునిచ్చారు. పిలుస్తే కాదు తెలిస్తే రావాలి అని అన్నారు. ముదిరాజ్ యువత చైతన్యవంతులు అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి ముదిరాజులను ప్రస్తుతం ఉన్న బీసీ–డి నుండి బీసీ–ఏ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ–ఏ లోకి మారిస్తేనే ముదిరాజులకు న్యాయం జరుగుతుందని, లేకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.అలాగే ముదిరాజులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో నర్సాపూర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి ముదిరాజ్ కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఐక్యతను చాటారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ అధ్యక్షులు మన్నే దిగంబర్ నిజ్జన రమేష్ ముదిరాజ్ ఓయూ జేఏసీ అధ్యక్షులు బల్ల సత్తయ్య తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు అల్లుడు జగన్ ముదిరాజు ఓయూ జేఏసీ నాయకులు సైలేంద్ర శివయ్య తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి ప్రభాకర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఈటల భద్రయ్య రాష్ట్ర నాయకులు అల్లిపూర్ సర్పంచ్ కుమార్ ముదిరాజ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు నగేష్ బుల్లెట్ వెంకన్న కళాకారులు అశ్విని ముదిరాజ్ రామాయంపేట గంగాధర్ జైముదిరాజ్ మీడియా నాయకులు, యువజన సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఫిలిం మేకర్ అవార్డు అందుకున్న

## బండారి మహిపాల్ ఉన్నత విద్య ఎంకమ్ ,2017 సంవత్సరంలో పూర్తిచేసుకుని తన



మునిపల్లి రిపోర్ట్ అక్టోబర్ 06 (మన ప్రజా ప్రతి నిధి ):ప్రతిభకు ప్రశంస రాష్ట్రస్థాయి ఉత్తమ ఫిలిం మేకర్ అవార్డు అందుకున్న మునిపల్లి మండల వాసి మునిపల్లి మండలంలోని బుసారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండారి మహిపాల్ ఉన్నత విద్య ఎంకమ్ ,2017 సంవత్సరంలో పూర్తిచేసుకుని తన పెద్దన్నయ్య బండారి పాండు దగ్గర ఫోటోగ్రఫీ నేర్చుకున్నాడు తన అన్న అప్పటికే ఫోటోగ్రఫీలో కీర్తిశేషులు కుసుమ ప్రభాకర్ శిష్యులు. ఫోటోగ్రఫీ వైపు ఆకర్షితుడైన మైపాల్ తన బాల్యం నుండి అన్న చిత్రీకరించే పలు ఛాయాచిత్రాలను చూసి మంత్రముగ్ధుడు అయ్యాడు వారి పెద్దన్న పదవ తరగతి 1996 విహారయాత్రలో మొదట ప్రారంభించాడు. సరదాగా ప్రారంభమైన ఈ కళ వారి రెండవ సోదరుడు బండారి సుభాష్ కూడా ఇదే రంగంలో స్థిరపడ్డాడు సదాశివపేట పట్టణంలో జయచరణ్ డిజిటల్ స్టూడియోను ప్రారంభించారు. పల్లెటూరిలో మంజీరా నది తీరాన సరదాగా అలవాటైన ఈ కళ ఈరోజు పెద్ద వ్యాపారంగా విస్తరించింది వారి సోదరులను చూసిన మైపాల్ ఉన్నత విద్యను చదువుకొని ప్రభుత్వ ఉద్యోగానికి ఎదురు చూడకుండా స్వయంగా వ్యాపారాన్ని ప్రారంభించి తమ వద్ద కొంతమంది యువతకు ఉపాధి కల్పిస్తున్నారు తనకు మాత్రం వారి పెద్దన్న బండారి పాండు మొదటి గురువు అని తెలిపారు. తనకు ఇష్టమైన వీడియోగ్రఫీ రంగంలో పలువురు గురువుల దగ్గర శిక్షణ తీసుకున్నట్లు తెలిపాడు. తెలంగాణ ఫోక్, వెడ్డింగ్, సినీమాటిక్ ఫిలిం షూటింగులో తన ప్రతిభను కనబరుస్తూ పలువురి ప్రశంసలు పొందుతున్నాడు. వారి సోదరులు సదాశివపేట పట్టణంలో ఫోటోగ్రఫీ రంగంలో స్థిరపడితే తాను హైదరాబాదులో స్థిరపడినట్లు తెలిపాడు. తన ప్రతిభను గుర్తించి ఫోటో పరివార్ ఇండియా నిర్వాహకులు రాష్ట్ర స్థాయి ఫిలిం మేకర్ అవార్డు అందించినందుకు ధన్యవాదాలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫామ్ అధ్యక్షుడు పల్లె రవి కుమార్, తెలంగాణ ఫోటోగ్రఫీ సంక్షేమ సంఘం కోశాధికారి మునగాల శైలేందర్, రాష్ట్ర ఫోక్ ఫోటోగ్రఫీ సంగం ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, ఫోటో టెక్ అభిమన్య రెడ్డి, ఎడిట్ పాయింట్ ఇప్పలపల్లి రమేష్, చారి, కరిపే రాజు తదితరులు పాల్గొన్నారు.



# దళిత మహిళపై దాడి చేసిన నిందితున్ని శిక్షించాలి...




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :నల్గొండ జిల్లా చింతపల్లి మండలం పీకే మల్లేపల్లి గ్రామపంచాయతీలో వివో ఏ గా విధులు నిర్వహిస్తున్న గనిపల్లి మాధవి పై గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో గ్రామసభల ప్రజల సమక్షంలో విధి నిర్వహణలో దళిత మహిళ పై తన పట్ల అవమానకరంగా ప్రవర్తించిన దుర్భాషలాడి దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వెలుగు వివో ఏల సంఘం, సిఐటియు కొండపాక మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసిస్తూ కొండపాక తహసిల్దార్ కార్యాలయంలో ఉప తహసిల్దార్ లావణ్య రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అమ్ముల బాల నరసయ్య మాట్లాడుతూ.. దళిత సామాజిక వర్గానికి చెందిన వివో ఏ మాధవి పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి వ్యతిరేకంగా డిమాండ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో పుష్ప, భాగ్యశ్రీ, లావణ్య, అనిత, మహాలక్ష్మి, రమేష్, వెంకటయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా పండుగ ఉత్సవంల చేద్దాం

## సిద్దిపేట జిల్లా కు ముందు. జిల్లా తరువాత చరిత్ర భావి తరాలకు అందించేందుకే సిద్దిపేట జిల్లా పదేళ్ల పండుగ

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక అక్టోబర్ 6 సిద్దిపేట:– దొంగ రేవంత్ రెడ్డి ఎట్లా తీసుక పోయిండో... అట్లనే వెటర్నరీ కళాశాల ను తీసుకొస్తా...– వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే బరాబర్ డబుల్ స్పీడ్ తో సిద్దిపేట అభివృద్ధి....– పదేళ్ల నుండి సిద్దిపేట ప్రజల కు తప్పిన వ్యయప్రయాసలు...– ప్రజల ముంగిట్లోకి ప్రభుత్వ కార్యాలయాలు.. అధికారులు...– అన్నీ వర్గాల ప్రజలకు సిద్దిపేట జిల్లా తో మేలు జరిగింది...– సిద్దిపేట అభివృద్ధి లో ఆదర్శం గా నిలిచింది..– సిద్దిపేట కలలు గోదావరి జలాలు, సిద్దిపేట లో రైలు వచ్చింది..– సిద్దిపేట లో అన్నీ విద్యాలయాలు నెలకొల్పాము...– పదేళ్ల జిల్లా పండుగ ను వేడుకగ చేద్దాం...– అన్నీ వార్డుల్లో ఇంటి ముందు మహిళలు పదేళ్ల పండుగ ముగ్గులు వేయాలి.– 11న జరిగే బహిరంగ సభ పట్టణం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలి..– సిద్దిపేట జిల్లా ఏర్పాటు తో సిద్దిపేట పట్టణ స్వరూపం మారిందని సిద్దిపేట జిల్లా ఏర్పడి పదేళ్లు అవుతుందని ఎన్నో దశబ్దాల కల కు దశబ్ది అవుతుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో సిద్దిపేట పట్టణ కార్యకర్తల సమావేశం లో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా ఏర్పాటు అనేది ఎన్నో దశబ్దాల కల అని.. నాడు కెసిఆర్ గారు ఏ చేత అవుతే దరఖాస్తు ఇచ్చాడో అదే చేతి తో సిద్దిపేట జిల్లా ఏర్పాటు కు సంతకం చేసాడన్నారు. 2016 అక్టోబర్ 11 జిల్లా ఆవిర్భావం జరిగిందని, 2026 అక్టోబర్ 11 కు పదేళ్లు అవుతున్న సందర్భంగా పదేళ్ల పండుగ ఘనంగా వేడుకగా జరుపుకోవాలని సిద్దిపేట జిల్లా పండుగ ఉత్సవంల చేద్దామని చెప్పారు. సిద్దిపేట జిల్లా కు ముందు... జిల్లా తరువాత చరిత్ర భావి తరాలకు అందించేందుకే సిద్దిపేట జిల్లా పదేళ్ల పండుగ నిర్వహిస్తున్నామని.... సిద్దిపేట ఎన్నో విద్యాలయాలు నెల్కొల్పామని, సిద్దిపేట కు 300 కోట్ల తో వెటర్నరీ కళాశాల మంజూరు చేసుకున్నామని 25% పనులు అయ్యాయి.. దొంగ రేవంత్ రెడ్డి ఆ కళాశాల ను కొండగల్ కు తరలించుక పోయడాని చెప్పాడు.. ఈ దొంగ రేవంత్ రెడ్డి ఎట్లా తీసుక పోయిండో.. అట్లనే వెటర్నరీ కళాశాల ను సిద్దిపేట కు తీసుకొస్తనని చెప్పారు.. .వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే బరాబర్ డబుల్ స్పీడ్ తో సిద్దిపేట అభివృద్ధి చేసుకుందామన్నారు. సిద్దిపేట జిల్లా ఏర్పాటు తో కలెక్టరేట్, పోలీస్ కార్యాలయం, మెడికల్ కాలేజ్, సుడ ఏర్పాటు, ఇలా ఎన్నో కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నామని, పదేళ్ల నుండి సిద్దిపేట ప్రజల కు తప్పిన వ్యయప్రయాసలు...ప్రజల ముంగిట్లోకి ప్రభుత్వ కార్యాలయాలు.. అధికారులు వచ్చారని చెప్పారు.. నాడు కానిస్టేబుల్ ట్రైనింగ్ కు సంగారెడ్డి కి వెళ్లి యువత ఇబ్బందీ పడ్డారని, ఉపాధ్యాయులు కౌన్సిలింగ్, పదవ తరగతి వాల్యూ వేషన్ ఇలా ఎన్నో ఇబ్బందులు తొలగి పోయాయని చెప్పారు.. ఇలా అన్నీ వర్గాల ప్రజలకు సిద్దిపేట జిల్లా తో మేలు జరిగిందన్నారు. సిద్దిపేట అభివృద్ధి లో ఆదర్శం గా నిలిచింది .సిద్దిపేట కలలు గోదావరి జలాలు, సిద్దిపేట లు రైలు వచ్చింది. సిద్దిపేట లో అన్నీ విద్యాలయాలు నెలకొల్పాము. పదేళ్ల జిల్లా పండుగ ను వేడుకగ చేద్దాం... అన్నీ వార్డుల్లో ఇంటి ముందు మహిళలు పదేళ్ల పండుగ ముగ్గులు వేయాలని బతుకమ్మ పండుగ రోజు కోమటి చెరువు పై ఫుడ్ ఫెస్టివల్, లెజర్ షో ఉంటుందన్నారు.. పట్టణం లో 11న జరిగే బహిరంగ సభ లు భారీ ఎత్తున సభ కు తరలి రావాలని పిలుపునిచ్చారు.

# బొబ్బాయిపల్లికి గ్రామానికి బస్సు సౌకర్యం




మన ప్రజా ప్రతినిధి కొండపాక :కుకునూరుపల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సర్పంచ్ కన్నమైన సంపత్ యాదవ్ కొద్దిరోజుల క్రితం గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ విజ్ఞప్తికి స్పందించిన అధికారులు మంగళవారం గ్రామానికి బస్సు సర్వీసును ప్రారంభించారు. బస్సు సౌకర్యం అందుబాటులోకి రావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, ఇతర ప్రయాణికులకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. ఈ సందర్భంగా సర్పంచ్, గ్రామస్థులు డిపో మేనేజర్ ను శాలువాతో సత్కరించారు. గ్రామ ప్రజల రవాణా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేసిన సర్పంచ్ ను గ్రామస్థులు అభినందించారు. గ్రామస్థులు బస్సు సర్వీసును నిరంతరం కొనసాగించాలని ఆర్టీసీ అదిళకారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు కోల సద్గుణరవీందర్, ఉపసర్పంచ్ రాజు యాదవ్, మాజీ సర్పంచ్ కోల శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సుఖినోభవంతు ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట దుస్తుల పంపిణి




దోమ, ప్రజా ప్రతినిధి, (అక్టోబర్ 6):దోమ మండల పరిధిలోని మెట్టుగడ్డ తండా విద్యార్థులకు హైదరాబాద్ కు చెందిన సుఖినోభవంతు స్వచ్ఛంద సంస్థ పాఠశాలలోని విద్యార్థులందరికీ "ఆట దుస్తులు" దోమ మండల ఎంఈవో వెంకట్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని, దోమ మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో స్వచ్ఛంద సంస్థల ద్వారా అనేక కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేద విద్యార్థుల అభ్యున్నతికి స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. దోమ మండలంలోని అన్ని పాఠశాలల్లో స్వచ్ఛంద సంస్థల ద్వారా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎంఈవో వెంకట్ అన్నారు. ఈకార్యక్రమంలో బ్రాహ్మణ పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, మెట్టుగడ్డ తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు రాకేష్, వెంకటేష్ , సీఆర్పీ రెడ్యా నాయక్,మరియు అంగన్వాడీ టీచర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వేడుకలు2026



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక భీమవరం అక్టోబర్ 6:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2026 వేడుకలను భీమవరం శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్‌ను జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు తమ సమస్యల పరిష్కారం కోసం జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీకి వినతిపత్రాన్ని అందజేశారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఏర్పాటు చేసుకుని తమ సమస్యలను తామే పరిష్కరించుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వృద్ధాప్యంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు వృద్ధాశ్రమాలు, వయోవృద్ధుల కేంద్రాలు, వివిధ సామాజిక కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా వయోవృద్ధుల్లో చైతన్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటిజన్స్ కోసం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సౌకర్యాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా ఫోరం ఒక వేదికగా పనిచేయాలని సూచించారు. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.కోవిడ్ సమయంలో నిలిచిపోయిన రైల్వే పాస్‌లను తిరిగి పునరుద్ధరించాలన్న సీనియర్ సిటిజన్స్ విజ్ఞప్తిని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురిచేస్తే వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, వాటి ద్వారా తమ హక్కులను కాపాడుకోవచ్చని సూచించారు. తల్లిదండ్రులకు తెలియకుండా వారి ఆస్తులను పిల్లలు స్వాధీనం చేసుకున్న సందర్భాల్లో చట్టపరమైన మార్గాల ద్వారా ఆస్తులను తిరిగి పొందేందుకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.సీనియర్ సిటిజన్స్‌ను ఘనంగా సన్మానించే అవకాశం లభించడం సంతోషంగా ఉందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు ఏదైనా సమస్య ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, వాటి సత్వర పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా, భీమవరం నాయకులు, ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు మహర్దశ ...రూ కోట్లతో అభివృద్ధి పనులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక భీమవరం అక్టోబర్ 6.:భీమవరం వీరవాసరం ;గ్రామాల్లో రహదారుల అభివృద్ధితో ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, పల్లె పండగ కార్యక్రమాలతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మంగళవారం పల్లె పండుగ 3.0 లో భాగంగా వీరవాసరం మండలంలోని పలు గ్రామంలో ఎమ్మెల్యే అంజిబాబు పర్యటించి సీసీ రోడ్లకు శంకుస్థాపనలు, పలు రోడ్లను ప్రారంభించారు. బిజి పాలెం గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, పంజావేమవరం గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన జిఎస్ బి రోడ్డు ప్రారంభోత్సవం, రాయకుదురు గ్రామంలో సీసీ రోడ్లు శంకుస్థాపన, వీరవల్లిపాలెం గ్రామంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్డు శంకుస్థాపన, చింతలకోటి గరువు గ్రామాల్లో సీసీ రోడ్డు శంకుస్థాపన, పల్లె పండుగ 1.0, జెడ్పీ గ్రాంట్ లో మంజూరైన నిధులతో నిర్మించిన జిఎస్ బి రోడ్డు, సీఐ రోడ్డు ప్రారంభోత్సవం, తోకలపూడి గ్రామంలో సీసీ రోడ్లు శంకుస్థాపన, ఎంపీపీ గ్రాంట్ నిధులతో నిర్మించిన శ్లాబ్ కల్వర్ట్ ను ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి లు ప్రారంభించారు.ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ గ్రామాలకు రహదారి సౌకర్యం మెరుగుపడితే ప్రజల రోజువారీ రాకపోకలతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడం, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు చేరుకోవడం, అత్యవసర సేవలు గ్రామాలకు అందుబాటులోకి రావడం వంటి అంశాలకు ఉపయోగపడే అవకాశం ఉంటుందన్నారు. పల్లెల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధి వెలుగులు నింపిందన్నారు. పల్లె పండుగ 3.0లో భాగంగా రూ 11,085 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరుగనున్నాయన్నారు.రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో రూ 2,700 కోట్ల వ్యయంతో 6,000 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయని, భీమవరం నియోజక వర్గంలోని అన్ని గ్రామాలాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు

## కనబడుటలేదు కేసు నమోదు చేసిన పోలీసులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట అక్టోబర్ 06:చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన రాజీపేట రమేష్ (54,)గ్రామం లో సెంట్రింగ్ పని జీవనం కొనసాగించేవాడు, సోమవారం మధ్యాహ్నం తన ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఇట్టి విషయములో అతని కుమారుడు రాజీపేట శ్రీకర్ చేగుంట పిఎస్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపారు.

## నీటి కుంటలో పడి వ్యక్తి మృతి...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట అక్టోబర్ 06 :నార్సింగి మండల పరిధిలోని పెద్ద తండా కు చెందిన మాలోత్ నవీన్ (23), మంగళవారం గొర్రెలను మేపుకుంటూ మధ్యాహ్నం ఖాసులాపూర్ పరిధిలోని లింగారెడ్డి కుంట వద్దకు చేరుకున్నాడు. గొర్రెలను కుంటలో కడిగే క్రమంలో ప్రమాదవశాత్తు నవీన్ నీటిలో మునిగి మృతి చెందాడు. నవీన్ మృతితో పెద్ద తండా లో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఏఎస్ఐ ఖాజా మిస్బాహ్ ఉద్దీన్ తెలిపారు.

## గాగిల్లాపూర్ గ్రామం లో డ్రైడే కార్యక్రమం






మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. మద్దూరు మండలం, గాగిల్లాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనక చంద్రం,ఆధ్వర్యంలో డ్రై డే,ఫ్రైడే కార్యక్రమం భాగంగా ఈరోజు మంగళవారండ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఒకటవ, రెండవ,వార్డులలో పర్యటించి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికినీరు నిలువ లేకుండా చూసుకోవాలని డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్,సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రజియా,అంగన్వాడీ టీచర్స్ గుడిసే అరుణ,దాసరి చంద్రకళ,కారోబార్ శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు

## పల్లె పండుగ 3.0: మొగల్తూరు మండలంలో రూ. 2.11 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన

## ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నరసాపురం అక్టోబర్ 6.:'పల్లె పండుగ 3.0' తో పల్లెల్లో ప్రగతి పరగులు.. సీసీ రోడ్లు, మినీ గోకులాలకు శంకుస్థాపన. గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం: రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా, ఈరోజు మొగల్తూరు మండల పరిధిలో »VB`GRAM G» నిధులతో మంజూరైన రూ. 1.59 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, రూ. 52 లక్షల వ్యయంతో మినీ గోకులాల నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా, జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలన అందిస్తోందని స్పష్టం చేశారు. రైతుల శ్రేయస్సు, పల్లెల్లో మౌలిక వసతుల కల్పన పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ 'పల్లె పండుగ 3.0' కార్యక్రమమే నిదర్శనమన్నారు. »VB`G RAM G» నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ.. పల్లెల్లో సీసీ రోడ్ల నిర్మాణంతో రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని వివరించారు. అలాగే మినీ గోకులాల ద్వారా పాడి రైతుల ఆర్థిక సాధికారతకు తోడ్పాటునందిస్తున్నామన్నారు. ఒకవైపు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి గారు, ఉపముఖ్యమంత్రి గారు అహర్నిశలు శ్రమిస్తుండగా.. నరసాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపడానికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని ఉద్ఘాటించారు.ఈ »VB`G RAM G» నిధుల ద్వారా మంజూరైన కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను మొగల్తూరు మండల పరిధిలోని శేరేపాలెం, రామన్నపాలెం, కె.పి.పాలెం నార్త్, కె.పి.పాలెం సౌత్, మోడి, కొత్తోట, పాతపాడు గ్రామాలలో ముమ్మరంగా చేపట్టనున్నారు. సకాలంలో నాణ్యతా ప్రమాణాలతో ఈ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ శంకుస్థాపన కార్యక్రమాలలో కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, మరియు పార్టీల కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శేరిలా గ్రామ పంచాయతీలో అవకతవకలు విచారణ చేపట్టిన DLPO సాయిబాబా




వెల్దుర్తి మన ప్రజాప్రతినిధి ముకుంద్ అక్టోబర్ 6:వెల్దుర్తి:వెల్దుర్తి మండలం శేరిలా గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంలి జరిగిందనే ఫిర్యాదుల నేపథ్యంలో ఐబ్రూూ (డివిజనల్ పంచాయతీ అధికారి) సాయిబాబా విచారణ చేపట్టారు.శేరిలా గ్రామపంచాయతీ సర్పంచ్ బంజ లావణ్యరవి ఉప సర్పంచ్ బత్తుల నవీన్ హయాంలో గ్రామపంచాయతీకి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ నిధులు, ఇతర అభివృద్ధి నిధులను దుర్వినియోగం చేశారని, అభివృద్ధి పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేశారని గ్రామస్తులు, వార్డు సభ్యులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు మేరకు DLPO సాయిబాబా శేరిలా గ్రామపంచాయతీకి చేరుకొని, గ్రామపంచాయతీ రికార్డులను, బిల్లులను, పనులకు సంబంధించిన ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు సమాచారం.గ్రామస్తుల నుండి, వార్డు సభ్యుల నుండి వివరాలు సేకరించారు. విచారణ అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఐబ్రూూ సాయిబాబా తెలిపారు. నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలితే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.ఈ విచారణతో శేరిలా గ్రామపంచాయతీ పాలకవర్గంలో హడలెత్తినట్లు తెలుస్తోంది.

# దోమలో సురక్ష మిత్ర ఉమెన్ & చైల్డ్ సేఫ్టీపై అవగాహన



దోమ, ప్రజా ప్రతినిధి, (అక్టోబర్ 6):వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "వికారాబాద్ సురక్ష మిత్ర" కార్యక్రమంలో భాగంగా దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళలు, బాలల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఎస్జిహెచ్ గార్డెన్ లో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,హాజరై మాట్లాడుతూ, మహిళలు, బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళలు, బాలికలు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు.బాలికలకు బయటి వ్యక్తుల ప్రవర్తించే విధానాన్ని చిన్న వయస్సు నుంచే తెలియజేయాలని, అనుమానాస్పదమైన లేదా అసౌకర్యంగా అనిపించే ప్రవర్తనను వెంటనే నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలన్నారు.షీ టీమ్స్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, మహిళలు, బాలికలను వేధించడం, ఈవ్‌టీజింగ్ చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్పీ స్పష్టం చేశారు.ప్రస్తుత కాలంలో విద్యార్థులు, యువత సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగిస్తున్న నేపథ్యంలో సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, పాస్‌వర్డ్‌లు,ఓటిపిలు, బ్యాంకింగ్ వివరాలు, లోకేషన్ వంటి సున్నితమైన సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని చెప్పారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు ప్రతి ఒక్కరూ సైబర్ హైజిన్ పాటించాలని సూచించారు.విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, సమాజంలో ప్రతి ఒక్కరికీ అనేక అవకాశాలు ఉన్నాయని ఎస్పీ తెలిపారు. మహిళలు, బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, తమ భద్రత విషయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బాలలపై ఏదైనా వేధింపులు, బాల కార్మికత్వం, బాల్య వివాహం లేదా ఇతర సమస్యలు గుర్తించినప్పుడు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098ను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు, మహిళలు, బాలల భద్రత, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన మెరుగు శివకృష్ణ




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నగర్ చంద్రపురి డివిజన్ పరిధిలోని వికలాంగుల కాలనీలో నివాసముంటున్న సుమలత భర్త రాజు దివ్యాంగుడు అనారోగ్యంతో మృతి చెంది సంవత్సరమయ్యింది అయితే సుమలతకి ఇద్దరు పిల్లలు ఇల్లు గడవడం ఇబ్బందికరంగా మారింది గత రెండు నెలలుగా వారి కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉందని తన గూడును వెళ్లబుచ్చిపోయింది మెరుగు శివకృష్ణకు ఇది విన్న వికలాంగుల రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మెరుగు శివకృష్ణ జవహర్ నగర్ మణికంఠ పూసల సంఘం అధ్యక్షులు మధ్యబోయిన రాజును సంప్రదించగా వారికి బియ్యం వారం రోజులు సరిపడా సామాగ్రి ఇప్పించడం జరిగింది మంగళవారం వికలాంగుల కాలనీలో నివాసం ఉంటున్న వారి వద్దకు వెళ్లి సామాగ్రి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ తాను చెప్పిన వెంటనే ముందుకు వచ్చి తన వంతు సహాయంగా బియ్యం బ్యాగ్ వారానికి సరిపడా సరుకులు ఇప్పిస్తానని అన్నారు ఈ సరుకులు ఇప్పించినందుకు జవహర్ నగర్ మణికంఠ పూసల సంఘం అధ్యక్షులు మధ్యబోయిన రాజుకి వారి కుటుంబానికి వికలాంగుల అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు అని శివకృష్ణ తెలియజేశారు.ఈ సందర్భంగా జవహర్ నగర్ పత్రిక విలేకరులు బలగం టీవీ సీఈవో చింతల విజయ్ కుమార్ మరియు స్టార్ న్యూస్ టీవీ9 రఘు, వికలాంగుల నాయకుడు నాగరాజు మహిళా నాయకురాలు సుగుణక్క తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర ఓబన్న వర్ధంతి ఘన నివాళులు అర్పించిన నాయకులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ చెన్నాపురం లో వడ్డెర ఓబన్న వర్ధంతి ఘనంగా నిర్వహించిన వడ్డెర సంఘం నాయకులు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సంఘం నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంత గాని శాంతి కోటేష్ గౌడ్,మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,చంద్రపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్,మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్,వడ్డర వెంకటేష్,డిఎస్ఎస్ వెంకటేష్, గజ్వెల్ శంకర్,వీర్ల బుజంగం,విజయరాయ్, మల్లేశం, రాము,రాజు యాదవ్,బిట్టు,వడ్డర కుల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలుగోన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలి..
# గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల..



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట , అక్టోబర్ 06:సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో గౌరవ గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని జీడిమామిడి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్ల మాట్లాడుతూ ..పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ముఖ్యంగా రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చే జీడిమామిడి వంటి ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.జీడిమామిడి తోటల పెంపకంతో పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు దీర్ఘకాలిక ఆదాయం లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉద్యాన పంటల సాగును విస్తరించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా చేపట్టాలని గవర్నర్ పిలుపునిచ్చారు. మొక్క నాటడం మాత్రమే కాకుండా, అవి ఎదిగే వరకు నిరంతరం సంరక్షించడం ద్వారా కార్యక్రమం లక్ష్యం సాకారం అవుతుందని అన్నారు.సేవా సంకల్ప్ అభియాన్ ద్వారా పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమని గవర్నర్ పేర్కొన్నారు.ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రకృతిని అందరూ పరిరక్షించాలని, ప్రకృతి తోనే సమస్త మానవ జీవితం ఆధారపడి ఉందని, మొక్కలు నాటే కార్యక్రమానికి వచ్చిన గవర్నర్కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ అక్రమాలపై వజ్రేష్ యాదవ్ సమరశంఖం




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:ఎస్ఐఆర్ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలను నిరసిస్తూ ఏఐసీసీ, ఇండియా కూటమి పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో జిల్లా కలెక్టరేట్ వద్ద మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.నిరసనలో భాగంగా ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం లోకల్ బాడీస్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కూటమి నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ , సిపిఎం జిల్లా కార్యదర్శి సత్యం,సీపీఐ మాస్ లైన్ సదానందం, టీజేఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, సమాజ్వాదీ పార్టీ నాయకులు రవి కుమార్, మల్కాజ్గిరి నియోజకవర్గం ఇంచార్జ్ రామ కాంత్ రెడ్డి.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో ఒక్క అర్హుడి ఓటు హక్కును కూడా తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ అనుమతించదు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడం, అనర్హుల పేర్లను చేర్చడం వంటి అవకతవకలకు తావులేకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలి(ఎస్ఐఆర్) ప్రక్రియలో జరిగిన ప్రతి అవకతవకను వెలుగులోకి తీసుకువచ్చి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుంది.ఓటర్ల హక్కులను కాపాడేందుకు అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడతాం"అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు,యూత్ కాంగ్రెస్,ఓబీసీ సెల్,మైనారిటీ సెల్,ఎస్సీ సెల్, మహిళా కాంగ్రెస్, అఖిలపక్ష నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ బెల్ట్ షాపులను తొలగించాలి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ అక్టోబర్ 6:భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ వన్ టౌన్ ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ ఎక్సైజ్ పోలీస్ ఆఫీసర్స్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వన్ టౌన్ అధ్యక్షులు బంటు గిరి ప్రధాన కార్యదర్శిలు కొంగరి వెంకటరమణ,మాల రాజి రెడ్డి లఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా బంటు గిరి మాట్లాడుతూ పట్టణంలో కళాశాలలో పాఠశాలలు దేవాలయ పరిసరాలలో పుట్టగొడుగుల్లా వెలిసిన బెల్ట్ షాపుల వల్ల పట్టణ ప్రజలు విద్యార్థిని,విద్యార్థులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు అని అన్నారు.ఈ బెల్ట్ షాపులలో మందు తాగే మందుబాబుల వల్ల ఆ బెల్ట్ షాప్ పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజు మందుబాబులు ఘర్షణలకు దిగుతూ ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.కావున తక్షణమే పట్టణంలో ఉన్న అన్ని బెల్ట్ షాపుల మీద చర్యలు తీసుకొని పట్టణ ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు కొండేటి సరిత నల్గొండ జిల్లా కార్యదర్శి చిల్లంచర్ల అభి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన బీజేపీ శ్రేణులు

**- జాతీయ రహదారిపై**
**'సేవా సంకల్ప్ అభియాన్'**
**- మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు ఘనంగా హరితోత్సవం**
**- ధీవ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలివచ్చిన విద్యార్థులు,నాయకులు**
**సేవా సంకల్ప్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని అక్బర్‌పేట**



మన ప్రజా ప్రతినిధి అక్బర్ పేట భూంపల్లి మండల్ సిద్దిపేట జిల్లా: నిర్వహించారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఇచ్చిన పిలుపు ఆదేశాల మేరకు, మండల బీజేపీ అధ్యక్షుడు ధీవ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ హరిత కార్యక్రమం అత్యంత ఘనంగా సాగింది.పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి:ఈ సందర్భంగా జాతీయ రహదారి పొడవునా జీడిమామిడి తో పాటు పలు రకాల నీడను, పచ్చదనాన్ని ఇచ్చే మొక్కలను నాటారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు జీవ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి, పెరుగుతున్న కాలుష్య నివారణకు మొక్కలు నాటడం ఎంతో అవసరమన్నారు. ఎంపీ రఘునందన్ రావు మార్గదర్శకత్వంలో పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను అందరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు. పచ్చని పల్లెలుగా, సుందరమైన రహదారులుగా తీర్చిదిద్దడానికి అధికారులు, పాఠశాల యాజమాన్యాలు అందిస్తున్న సహకారం అభినంద నీయమన్నారు. అనంతరం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పాల్గొని బిజెపి నాయకులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,అక్బర్ పేట సర్పంచ్ మండల కుమార్,చిన్న నిజాంపేట్ సర్పంచ్ పీరాల మహేష్, ఓబిసి మోర్చ అధ్యక్షుడు బొల్లు ఎల్లయ్య యాదవ్,కిషన్ మోర్చా అధ్యక్షుడు పూజారి నవీన్,నాయకులు శ్రీరామ్,నవీన్,లింగం, వెంకటేశం, (టీచర్ హరికృష్ణ) రామక్రిష్ణ,పుట్ట నాగరాజు , వినయ్ యాదవ్, హరీష్ ముదిరాజ్, మార్కంటి భాను,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### చికిత్స కోసం రూ.2 లక్షల అదనపు సీఎం సహాయనిధి ,ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కృషితో లలితకు ఆర్థిక సహాయం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:జనగాం జిల్లా పెద్దపహాడ్ గ్రామానికి చెందిన రామగిరి లలిత, భర్త అశోక్ చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్ ) ద్వారా మరో రూ.2 లక్షల అదనపు ఎల్ఓసి మంజూరైంది.లలిత ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి 03-10-2026న చేసిన విజ్ఞప్తి మేరకు ఈ అదనపు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. ఇప్పటికే 21-09-2026న మంజూరైన ఎల్ఓసి కు అదనంగా ఈ రూ.2లక్షల సహాయం అందించబడింది.ఈ మొత్తాన్ని నిజామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నిమ్స్,పంజాగుట్టలో లలిత చికిత్సకు వినియోగించుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ, చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందేలా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సాక్షి రిపోర్టర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు